**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది.29.04.2018.**

# ఆత్మ హత్య చేసుకోబోయిన యువకుడి ప్రాణాలను కాపాడిన డయల్ 100 ఫోన్ కాల్

ఈ మధ్య కాలంలో ఆత్మహత్యలకు పాల్పడే వారిని, అనుకోని పరిస్థితిలలో ప్రమాదాల భారిన పడిన వ్యక్తులను, ఆపదలో చిక్కుకున్న వ్యక్తులను డయల్ 100కు వచ్చిన కాల్స్ ద్వారా, సంఘటన జరిగిన ప్రదేశానికి అతి తక్కువ సమయంలో చేరుకుని వారిని రక్షించడం జరుగుతోంది.

ఈ నేపథ్యంలో ది. 29. 04. 2018న ఉదయం యనమలకుదురు, శివపార్వతీ నగర్‌కు చెందిన దూలం ఉమామహేశ్వరరావు అనే వ్యక్తికి సుమారు 6 నెలల క్రితం వివాహం జరిగింది. ఆర్థికపరమైన విషయాలకు కలత చెంది జీవితంపై విరక్తితో ఉమామహేశ్వరరావు ఆత్మహత్య చేసుకోవాలని నిర్ణయించుకున్నాడు. ఈ క్రమంలో ఒన్‌టౌన్ పోలీస్‌స్టేషన్ పరిధి వినాయక టెంపుల్ సమీపంలో ఉన్న ఒక పురుగుమందుల విక్రయ దుఖాణానికి వచ్చిన ఉమామహేశ్వరరావు పురుగుమందు డబ్బా కావాలని అడిగాడు. కాని ఉమామహేశ్వరరావుపై అనుమానం వచ్చిన దుఖాణం యజమాని ఆధార్‌కార్డు కావాలని అడిగారు. పురుగుమందు డబ్బా ఇవ్వకపోవడంతో ఉమామహేశ్వరరావు అందుబాటులో ఉన్న పురుగుమందు డబ్బాను తీసుకుని అక్కడి నుండి పారిపోవడం జరిగింది.

జరిగిన సంఘటనతో విస్తుబోయిన దుఖాణం యజమాని వెంటనే తేరుకుని డయల్ 100కు కాల్ చేసి చెప్పడం జరిగింది, ఆ షాపు వద్ద ఉమామహేశ్వరరావు తన సెల్‌ఫోన్ మరియు పర్సును మరచిపోగా అతని సెల్‌ఫన్‌లో ఒక నెంబర్‌కు కాల్‌చేయగా సదరు వ్యక్తి షాపువద్దకు రావడం జరిగింది.

వెంటనే కాల్ రిసీవ్ చేసుకున్న కంట్రోల్ రూం సిబ్బంది వెంటనే అప్రమత్తమై వైర్‌లెస్ సెట్ ద్వారా అందరికీ సమాచారం అందించడం జరిగింది. సమాచారం అందుకుని అప్రమత్తమైన ఒన్‌టౌన్ పోలీసులు షాపువద్దకు వెళ్ళి ఉమామహేశ్వర రావు స్నేహితుడిని తీసుకుని ఉమామహేశ్వర రావు గురించి వెతకగా ఒన్‌టౌన్ రాజీవ్‌గాంధీ పార్క్ సమీపంలో పురుగుమందు తాగేందుకు సిద్దపడ్డ ఉమామహేశ్వరరావును అడ్డగించి, అతని ప్రాణాలు రక్షించడం జరిగింది. అనంతరం ఉమామహేశ్వరరావును ఒన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌కు తరలించి అతని తల్లి దండ్రులకు సమాచారం అందించడంతో పాటు అతనికి కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగింది.

డయల్ 100 ఫోన్ కాల్‌ను అందుకొన్న కేవలం కొద్ది వ్యవధిలోనే ఆత్మహత్య చేసుకునేందుకు ప్రయత్నించిన ఉమామహేశ్వరరావు ప్రాణాలను కాపాడినందుకు ఒన్‌టౌన్ పోలీసులను మరియు పోలీస్ కంట్రోల్ రూమ్ సిబ్బందిని ఉన్నతాధికారులు అభినందించడం జరిగింది.

-- xx --